# National Seminar Gold Medal Winner by V.N.S.R.Venkateswara Rao







## నూతన ఆవిష్కరణలకు రసాయనశాస్త్రమే మూలం

### జాతీయ సదస్సులో వక్తలు




సదస్సులో పాల్గొన్న ఆచార్యులు, అధ్యాపకులు

కైకలూరు, న్యూస్‌టుడే: నూతన ఆవిష్కరణల్లో రసాయనశాస్త్రం మిన్నగా నిలుస్తుందని పలు విశ్వవిద్యాలయాల ఆచార్యులు పేర్కొన్నారు. స్థానిక వైవీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 'పచ్చదనం పర్యావరణంలో రసాయన శాస్త్రం' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎస్కే.మీరామొహిద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో నాగార్జున విశ్వవిద్యాలయం రసాయన శాఖ విభాగాధిపతి ఆచార్యులు ఎం.సుబ్బారావు, పర్యావరణ విద్య సమన్వయకర్త ఏపీపీఎస్ సౌమ్య, తాడేపల్లిగూడెం ఎన్వీడీ సహాయ ఆచార్యులు హరిప్రసాద్ పాల్గొని రసాయన శాస్త్రం, పర్యావరణంలో పాత్ర అనే అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నిడమర్రు శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వరరావు, అవనిగడ్డ డిగ్రీ కళాశాలకు చెందిన జి.విజయస్వరూపసింగ్, కళాశాల సిబ్బంది షేక్ బీబీ, ఉదయలక్ష్మి, నాగపరమేశ్వరి, కల్పన, డి.ఉదయప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.